## ఉపాధ్యాయుల పదోన్నతి బదిలీ కౌన్సిలింగ్ లో విజువల్లీ చాలెంజ్డ్(బ్లైండ్)వారికి ప్రాధాన్యత

అమరావతి,27 జనవరి:ప్రో-డిజబిలిటీ పాలసీలో భాగంగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు,ప్రమోషన్ల కౌన్సిలింగ్ లో విజువల్లీ చాలెంజ్డ్(బ్లైండ్)అభ్యర్థులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రభుత్వం అనుమతిచ్చిందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేశ్ కుమార్ తెలియజేశారు.కావున ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు ప్రదోన్నతికి చేపట్టే కౌన్సింగ్ నిర్వహణలో విజువల్లీ చాలెంజ్డ్(బ్లైండ్)ఉపాధ్యాయులకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)